అశ్వవాహనంపై గాయత్రి అలంకరణలో ఎల్లమ్మ

చంద్రగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు గాయత్రి దేవి అలంకరణలో అశ్వ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పాలక మండలి, ఈఓ మమత పర్యవేక్షణలో వైభవంగా నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయ అర్చకులు అమ్మవారికి వేకువజామున అభిషేకం జరిపించారు. సాయంత్రం బంగారు ఆభరణాలతో అమ్మవారికి విశేష అలంకరణ గావించి అశ్వ వాహనంపై అధిష్టింపజేశారు. రాత్రి 8 గంటలకు అమ్మవారి వాహనసేవ కన్నుల పండువగా సాగింది.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శ్రీ చెంగాళమ్మకు సరస్వతీ అలంకారం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారు శ్రీ సరస్వతీ అలంకారంతో సోమవారం భక్తులకు దర్శనమిచ్చింది. అలంకారానికి, ఆలయ ప్రాంగణంలోని యాగ మండపంలో నిర్వహించిన చండీ యాగానికి నెల్లూరుకు చెందిన దువ్వూరు హరిప్రసాద్‌రెడ్డి, జ్యోతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఎ సోమవారం సూళ్లూరు, నాగరాజపురం, వాటంబేడు రోడ్డు నుంచి సారెలను మేళతాళాలు, మంగళవాయిద్యాలు, బాణాసంచా వేడుకలతో అంగరంగ వైభవంగా అమ్మణ్ణికి సారెను సమర్పించారు. ఎఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ సారెను తెచ్చే ప్రక్రియలో పాల్గొన్నారు. దేవస్థానం సహాయ కమిషనర్ బి.ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

ఏమి భాగ్యము గోవిందా!

మహిళా భక్తులే అశ్వాలుగా....కదిలిన స్వర్ణరథం

తిరుమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి: అత్యంత సంపన్నవంతమైన దేవుడుగా ఏడుకొండల వేంకటేశ్వ రస్వామి కీర్తింపబడుతున్నాడు. సాక్షాత్తు అంతటి పరమాత్ముడే బంగారురథాన్ని అదిరోహించగా మహిళా భక్తులు అశ్వాలుగా మారి గోవిందనామంతో రథాన్ని లాగి పునీతులయ్యారు. బ్ర హ్మోత్స వాల్లో సోమవారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేతుడైన మలయప్ప బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చా డు. సాయంత్రం 4గంటలకు శ్రీదేవిభూదేవిమలయప్ప స్వామివారిని అర్చకులు విశేషాభరణాలతో అలంకరిం చారు. ఈ స్వర ్ణరథోత్స వంలో కల్యాణకట్ట మిరాశీదారులు సమర్పించిన ఒక సువర్ణ ఛత్రాన్ని తొలుత రథంపై అలంకరించారు. ఈ రథంమీద పయ నిస్తూన్న శ్రీవేంకటేశ్వరుని దర్శించిన భక్తులు గోవింద నామంతో తన్మయత్వంపొందారు. పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్ర హ్మం దంపతులు, సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, మహిళా ఉద్యో గులు, శ్రీవారిసేవకులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

గజవాహనంపై శ్రీనివాసప్రభువు

తిరుమల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్తప్రతినిధి: ఆనాడు తనను భక్తితో కొలిచిన గజేంద్రునికి మొసలి బారినుండి కాపాడినట్లు కలియుగంలో ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి నామం పలికే...భక్తితో కొలిచే భక్తులను సదారక్షిస్తున్నాడనేది కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో సోమవారం రాత్రి గజవాహనంపై గజేంద్రమోక్షకుడు అభయమిస్తే ఆలయ మాఢవీధుల్లో ఊరేగాడు . గజవాహనంపై శ్రీనివాసప్రభువు కటాక్షించాడు. శ్రీవారిని దర్శించుకుని భక్తిపునీతులయ్యారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, జెఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం ,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

రేణిగుంట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

రేణిగుంట మండలం పాత విమానాశ్రయం వెళ్లే మార్గంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ప్రతి మూడు మాసాలకు ఒకసారి ఆనవాయితీలో భాగంగా ఈవీఎం ప్యాడ్లు భద్రపరిచిన గోదాములను పరిశీలించామని కలెక్టర్ తెలిపారు. గోడౌన్ల తనిఖీని వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధుల సమక్షంలో నిర్వహిస్తామని అన్నారు. గోడౌన్ సీల్ తీసేటప్పుడు సీల్ వేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. లీకేజీలు ఉన్న ప్రాంతాలను గుర్తించామని వర్షాకాలంలో లీకేజీలు కాకుండా ఆర్ అండ్ బి అధికారులతో మరమ్మత్తులు చేయిస్తామన్నారు. "ప్రజా ప్రతినిధులు కూర్చోవడానికి కుర్చీలు ఏర్పాటు చేయాలని జిల్లా వైసీపీ ఇన్చార్జి చంద్రశేఖర్ రెడ్డి(మూలం బాబు రెడ్డి) కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు". కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, రేణిగుంట తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చిరంజీవి, వైసిపి ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పక్కాగా సమస్యలకు పరిష్కారం: కలెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: క్షేత్ర స్థాయిలో ప్రజల నుండి సమస్యలపై అందిన అర్జీలను పక్కాగా పరిష్కరించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్రపాడేల్, డిప్యూటీ కలెక్టర్ కుసుమకుమారి, చిత్తూరు ఆర్టీఓ శ్రీనివాసులు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 292 అర్జీలు

కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి సమస్యలపై 292 అర్జీలు అందాయి. ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరిలు క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించి 204 అర్జీలు ప్రజల నుండి అందాయి. అలాగే డిఆర్‌డిఎకు సంబంధించి 28, పశుసంవర్ధకశాఖ 12, విద్యాశాఖ 5, పంచాయతీరాజ్ 5,

డిసెంబర్ లోగా నలభై వేల గృహాలకు సోలార్ రూఫ్‌టాప్

- ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్

కుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలో డిసెంబర్ నెలలోగా నలభై వేల గృహాలకు పిఎం సూర్య ఘర్ పథకంలో సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్లశ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ఆవరణలో జరిగిన రెస్కో మహాజన సభలో ఆయన ప్రసంగించారు. కుప్పం రెస్కోకు పాలకవర్గం పూర్వవైభవం తేవాలన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. కుప్పం రెస్కోను ఆదర్శంగా అభివృద్ధి చేయాలన్నారు. రెస్కో పాలకవర్గం క్షేత్రస్థాయిలో తిరిగి రైతుల సమస్యలు తెలుసుకుని వారు అందుబాటులో ఉండడం పట్ల అభినందించారు. నూతన పాలకవర్గం నిష్పక్షపాత ంగా పనిచేయాలని సూచించారు. ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో కుప్పం రెస్కోలో ఇష్టారాజ్యంగా సాగిందన్నారు. దీనిపై సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో విచారణ జరిగిందన్నారు. ప్రజలు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్య ంగా పాలకవర్గం పనిచేయాలన్నారు. దివంగత ఎమ్మెల్యే బిఆర్ దొరస్వామినాయుడు మంచి ఆశయంతో కుప్పం రెస్కోను స్థాపించారన్నారు. రెస్కో ఎండి సోమశేఖర్ మాట్లాడుతూ పాలకవర ్గం ఆమోదంతో తగు నివేదికలుఅమలుచేస్తామన్నారు. సమావేశంలో రెస్కో ఛైర్మన్ విజి ప్రతాప్‌కుమార్, రెస్కో ఎండి సోమశేఖర్, ఎఎంసి చైర్మన్ జిఎం రాజు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, రెస్కో అధికారులు పాల్గొన్నారు.

మీ సేవలు అమోఘం.. అనిర్వచనీయం

-గరుడసేవ విజయవంతంపై సిఎం చంద్రబాబు అభినందనలు

తిరుమల, సెప్టెంబర్29ప్రభాతవార్తప్రతినిధి: ఏకంగా మూడులక్షలమంది భక్తులకు రాత్రివేళ గరుడవాహనసేవ చక్కగా కల్పించి ప్రతి ఒక్కరికీ దర్శనభాగ్యమందించిన టిటిడి బోర్డు, అధికారులు, జిల్లా యంత్రాంగం, శ్రీవారిసేవకులకు సిఎం చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు.తన సామాజిక మాధ్యమంలో టిటిడి గరుడసేవ విజయవంతంపై ప్రత్యేకంగా అభినందనలు, భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు.భక్తులకు మంచి అనుభూతి కలిగించారు.తిరుమల పవిత్రతను కాపాడటంలో అందరూ కలసి పనిచేయాలని సూచించారు. దేశవిదేశాల నుండి 3లక్షలమంది భక్తులకు మెరుగైనసౌకర్యాలు కల్పించిన, సమన్వయంగా చక్కటి సేవలందించిన టిటిడి బోర్డుకు, జిల్లా యంత్రాంగానికి ,జిల్లా పోలీస్ ఉన్నతాధికారులకు ,ఆ శాఖ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

పట్టాలు తప్పిన రైలు

తప్పిన పెనుప్రమాదం

పూతలపట్టు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త పూతలపట్టు మండలంలోని పి కొత్తకోట పంచాయతీ మోట కంపల్లి దగ్గర రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదు. రైలు ఇంజన్ మాత్రమే పట్టాలు తప్పి పెను ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది మరమ్మత్తులు చేసారు.

ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో ఎస్వీయూ ప్రొఫెసర్



తిరుపతి విద్య సెప్టెంబర్ 29 ప్రభాత వార్త: ఎస్వీయూ ఫిజిక్స్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సీకే జయశంకర్ వరుసగా ఆరో సారి ప్రపంచంలోని టాప్ 2శాతం శాస్త్ర వేత్తలో ఒకరుగా స్థానం స్వంతం చేసుకున్నారు.ఈ మేరకు స్టాన్ఫోర్డ్ వర్సిటీ సర్వే వెల్లడించింది.2025 ఏడాదికి సంబంధించి స్టాన్ ఫోర్డ్ ఎల్సెవియర్ నివేదిక ప్రకారం భౌతిక శాస్త్ర రంగంలో భారతీయ శాస్త్ర వేత్తలలో 60వ స్థానం స్వంతం చేసుకున్నట్లు ఆ నివేదిక పేర్కొంది. ఈ సందర్భంగా వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ఫిజిక్స్ విభాగం హెచ్ఐడీ ప్రొఫెసర్ దేవప్రసాదరాజు,అధ్యాపకులు ఆయనను అభినందించారు.

శ్రీకాత్యాయనీ దేవి అలంకారంతో మరగదాంబిగా

కాణిపాకం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగు తున్న దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఎనిమిదవరోజు సోమవారం మరగదాంబిగా అమ్మవారు శ్రీకాత్యాయనీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమి చ్చారు. ఈమేరకు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు వేదపం డితుల మంత్రోచ్చారణ నడుమ ఉదయం అమ్మవారి మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అలాగే అమ్మవారి ఉత్సవమూర్తిని సాయంత్రం మండపంలో వుంచి శ్రీకాత్యాయనీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.ఈసందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించి మొకు ్కలు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం మహిళచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. తిరిగి అలంకరించిన అమ్మవారిని రాత్రి ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా గ్రామోత ్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మపత్నే వాణీ...రంగనాయకే...!!

-జన్మనక్షత్రం...చదువుల తల్లిగా గంగమ్మ

బోయకొండ(చౌడేపల్లి), సెప్టెంబర్ 29 ప్రభాతవార్త శక్తిక్షేత్రం బోయకొండలో దసరా శరవన్నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా అశ్వయుజశుద్ధ పంచమి, మూలానక్షత్రం రోజున అమ్మవారు సకల శుభాలు కల్గించే సరస్వతీదేవీగా కొలుతీరింది. మూలా నక్షత్రం గంగమ్మ జన్మనక్షత్రం. విద్యాదేవిగా మానవుల్లో జ్ఞానదీపాలు వెలిగించే త్రిశక్తుల్లో మహాశక్తిగా సరస్వతీదేవిని కొలుస్తారు. ఆదిప్రకృతి స్వరూపిణీ అయిన దుర్గాదేవి త్రిశక్తిస్వరూపిణీగా శుంభనిశుంభలనే రాక్షసుల్ని వధించింది. ఇందుకు చిహ్నంగా అమ్మవారిని సరస్వతీదేవి రూపంలో అలంకరించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఉభయదారులు చండీ, గణపతి హోమాలు నిర్వహించి ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం పూర్ణాహుతిగావించారు. చౌడేపల్లి విజయవాణి విద్యాలయాలు, ప్రింటర్స్ యాజమాన్యం, తిరుపతి వేణుగోపాల్‌రెడ్డి, సుగుణ, మదనపల్లి బాలాజీ ఇండస్ట్రీస్, చౌడేపల్లికి చెందిన మాజీ బోయకొండ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ, రాజేశ్వరమ్మ, మాజీ సర్పంచు గాజుల పద్మావతమ్మ, శిరీషా, రాధాకృష్ణ, నాగరాజ, జమున, బెంగళూరు చక్రధర్, రాధిక, కార్తి, సోనీ, చిత్తూరు అనిల్‌కుమార్, అనీషా, వెంకట నాయుడు, సురేఖరాణి, పుంగనూరు రెడ్డిరాధిక, నాగేళ్ళ దినేష్‌లు ఉభయదారులుగా వ్యవహరించారు. ఇఒ, ఉప కమీషనర్ ఏకాంబరం వారికి అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించి గౌరవించారు. ఆలయ అర్చక, అధికార, సిబ్బంది, భక్తులకు సేవలందించారు.సరస్వతీదేవి అలంకారాన్ని పురష్కరించుకొని యాగశాలలో ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిన పీ-4

తిరుపతి కలెక్టర్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త ఃనిరుపేద కుటుంబాల్లె పీ-4 వెలుగులు నింపుతోంది. దీనిలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ చేతులు మీదుగా రాస్ వారి సహాయ సహకారాలతో తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి పంచాయితీలోని చైతన్యపురం పి. సతీష్, కుటుంబ సభ్యులకు ఆటోను అందజేశారు. వృత్తి రీత్యా సతీష్ డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో అతని రెండు కాళ్ళు, రెండు చేతులు పక్షపాతం సమస్యకు గురై దాదాపు రూ.20లక్షలు ఖర్చు అయ్యాయి. అతను తన కుటుంబాన్ని కాపాడుకోలేని పరిస్థితిలో కలెక్టర్‌ను కలిసి తన బాధను చెప్పుకున్నాడు. కలెక్టర్ వెంటనే స్పందించి డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబుతో మాట్లాడి వారు రాస్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరత్నం, రాస్ పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజుతో మాట్లాడి బాధితుడు సతీష్‌కు ఆటోను అందజేశారు. దీంతో రాస్ సేవా సంస్థ పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరత్నం, డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబును కలెక్టర్ అభినందించారు.

నిండ్ర ఎంపిపి దీప రాజీనామా

చిత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: నిండ్ర మండల పరిషత్ అధ్యక్షురాలు దీప ఎంపిపి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడును జడ్పీ సిఇఒ ఛాంబర్‌లో సోమవారం కలిసి నిండ్ర ఎంపిపి దీప తన రాజీనామా పత్రంను అందజేశారు. పదవికాలంలో మరో నాలుగు నెలల్లో ముగియనుండటంతో ఆమె తనపదవికి రాజీనామా చేయడం మండలంలో చర్చనీయాంశమైంది.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గిరిజన వృద్ధులకు యాభై ఏళ్లకే పెన్షన్ గిరిజన సంఘాల డిమాండ్

పుంగనూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

గిరిజన వృద్ధులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ బాణావతి మునేంద్ర నాయక్ డిమాండ్ చేశారు. పుంగనూరు పరిసర ప్రాంతాలకు చెందిన వందలాదిమంది గిరిజనులు సోమవారం ఉదయం ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించారు. వారు మాట్లాడుతూ గిరిజన వృద్ధులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని, వికలాంగులకు నూతన పెన్షన్ ఆప్షన్ ఏర్పాటు చేయాలని,గిరిజన యువతకు నిరుద్యోగ భృతి మూడు వేలు ఇవ్వాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో, తహసిల్దార్, ఎంపీపీలకు వారు విజ్ఞాపన పత్రం సమర్పించారు.కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ అధ్యక్షుడు బుక్యా నాగేనాయక్, కార్యదర్శిశంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్య దర్శి మూడే మనోజ్ కుమార్ నాయక్, యూత్ కన్వీనర్ నాగ్య నాయక్, హీరా నాయక్, దేశ నాయక్, రాజు నాయక్, రవీంద్ర నాయక్,చిన్ని నాయక్, నిర్మల్ నాయక్, మురుగ నాయక్, ఎరుకల సంక్షేమ సంఘం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో యువత మేటిగా నిలవాలి

పుంగనూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

క్రీడల పట్ల యువకులు మరింత ఉత్సాహం చూపి మార్గదర్శకులుగా నిలవాలని రోటరీ క్లబ్ జిల్లా కార్యదర్శి హేమ చంద్ర, అసిస్టెంట్ గవర్నర్ రామ్మోహన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎల్ఆర్ బ్యాడ్మింటన్ అకాడమీ లో సోమవారం జరిగిన పోటీలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీలలో పట్టణ యువకులందరికి అవకాశం కల్పించారు. విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు. యువతను సన్మార్గంలో పయనించడానికి, క్రీడలే ప్రధానమని డాక్టర్ శరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం 120 మంది క్రీడాకారులకు, పోటీలను నిర్వహించి, ప్రతి ఒక్క క్రీడాకారుడికి సుమారు 750 రూపాయల విలువ గల టీ షర్టులను, బహుమతులు అందించారు.వి కార్యక్రమంలో అకాడమీ అధ్యక్షులు నానబాల గణేష్, కార్యదర్శిసిఎస్ రాజారెడ్డి, అకాడమీ అధినేత మంజునాథ డాక్టర్ విజయ్ కుమారి,డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరన్ కుమార్, సుధాకర్ రెడ్డి,భాస్కర జెట్టి, అనిల్ కుమార్, మునిరాజా , ఆవుల హరిప్రసాద్ ,ఈ ఎస్ భాస్కర్, సురేష్, వేణుగోపాల్, పూల త్యాగరాజు, శివశంకర్, వేణుగోపాల్ రాజు, అర్షధాలి, భాస్కర్ రెడ్డి, రవి కిషోర్ , రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

కమనీయం శ్రీ చాముండేశ్వరి శ్రీ శారదా రూపం

పుంగనూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని చదళ్ల గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి విజయదశమి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు చదువుల తల్లి శ్రీ శారదగా దర్శనమిచ్చారు. ఉత్సవాల నిర్వాహకులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతుల సమక్షంలో శ్రీ సరస్వతి దేవి మూల మంత్ర హోమాన్ని రుద్రహోమాన్ని ఋత్వికులు వైభవంగా సరస్వతీదేవి మూలమంత్ర హోమం, శ్రీ రుద్రహోమాలకు వేణుగోపాల్ రెడ్డి శ్రీ దంపతులు పట్టు వస్త్రాలు హోమదేవతలకు ప్రీతికరమైన నైవేద్యాలతో పూర్ణాహుతి అందజేశారు. రేలారే రేలా ఫేమ్ కళాకారుడు, రాష్ట్ర ప్రభుత్వ కళారత్న అవార్డు గ్రహీత దామోదర గణపతి ఆధ్వర్యంలో గొప్ప జానపద పాటలు , నృత్యాలు అలరించాయి. బృందానికి చెందిన కళాకారులను ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణుగోపాల్ రెడ్డి ట్రస్ట్ కార్యదర్శి శివకుమార్ రెడ్డి సభ్యులు శాలువులతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

ప్రతి మహిళ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలి

సదుం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

ప్రతి మహిళ తమ కుటుంబంలోని అందరిపైనా ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని ఎర్రాతివారిపల్లె సర్పంచ్ కళావతి అన్నారు. సోమవారం స్థానిక సచివాలయంలో స్వశక్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహారం ప్రతి గర్భవతి తీసుకోవాలన్నారు. 151 మందికి ఆరోగ్య పరిశీలన నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, జానకి, శిఖామణి ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ మనీషా, రషీద్ ఆరోగ్య కార్యకర్తలు కళ్యాణి, హేమలత, ఆశా కార్యకర్తలు అంగన్వాడీ సిబ్బంది యశోద, అరుణకుమారి ,జయమ్మ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

మిథున్ రెడ్డికి బెయిల్ పై సదుంలో సంబరాలు

సదుం సెప్టెంబర్ 29 ప్రభాత వార్త

లిక్కర్ కేసులో అరెస్ట్ అయి 70 రోజులుగా రాజమండ్రి జైల్లో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడంతో సదుం మండలంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, సంబరాలు జరుపుకున్నారు. సదుం బస్టాండులో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ధనంజయ రెడ్డి, పుట్రాజ్, మండల కో ఆప్షన్ నెంబర్ ఇమ్రాన్, మాజీ ఎంపీపీ వెంకటస్వామి, సర్పంచ్ హనుమంత్ రెడ్డి, నారాయణరెడ్డి, సోమల మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు శివారెడ్డి సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, ఎర్రాతివారిపల్లె మాజీ సర్పంచ్ ధన శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి, భాష వైసీపీ యువ నాయకులు మనోజ్, చెరకు ద్వారకనాథ్ రెడ్డి, ఎండపల్లి మనీ తదితరులు పాల్గొన్నారు.

కుప్పాన్ని మోడల్ మున్సిపాలిటీ చేయడమే లక్ష్యం

కుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా చేయడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు.సోమవారం కుప్పం మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ సెల్వరాజ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా పట్టణ అభివృద్ధి, శుభ్రత, మౌలిక వసతులకల్పన, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వంటి అంశాలపై చర్చించారు. ప్రజల కోసం ఆధునిక సౌకర్యాలతో కుప్పం పట్టణ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని వారుపేర్కొన్నారు. సమావేశంలో కమీషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

శాంతిపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు.సోమవారం కుప్పం - పలమనేరు జాతీయ రహదారి నుంచి పెద్ద బొమ్మనపల్లి గ్రామం దాకా 41లక్షలతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, సర్పంచ్ జనార్ధనరెడ్డి, నేతలు ఎల్. జయరాంరెడ్డి, మణి,చంద్ర,హరినాథ్‌రెడ్డి, ఆంజనేయరెడ్డి, రాజారెడ్డి, గోవిందరాజులు,సుగుణమ్మ పాల్గొన్నారు.

శ్రీశైలం ఆలయ ఛైర్మన్‌ను కలసిన బిజెపి నేత శివరాయల్

వి.కోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడును బిజెపి రాష్ట్ర యువ నేత శివ రాయల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నూతన ఛైర్మన్‌ను కలసి అభినందించారు.కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

ఘనంగా సోమవారోత్సవాలు

రామకుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆల యంలో సోమవారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసం దర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించి ఉత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఆలయ సమీప ంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ శనీశ్వరస్వామి, శ్రీ ఆంజనేయ, శ్రీ వినాయక స్వామి ఆలయాలతో పాటు నాగుల ముద్దమ్మ ఆలయం, నక్షత్రవనంలో భక్తులు విశేష పూజలు చేశారు.

సూపర్‌సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమం విజయవంతంకు కృషి

గుడిపాల, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మండల పరిధిలో అక్టోబర్ 10వ తేదీ నిర్వహించనున్న సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమంను విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు పిలుపునిచ్చారు. సమావేశంలో తెలుగుదేశం నాయకులు అనిల్‌కుమార్, సుమతి మురళీ, బాలసుబ్రమణ్యం, పీటర్, గ్రామ అధ్యక్షులు, ఇన్‌ఛార్జీలు పాల్గొన్నారు.

టువీలర్లు ఢీ..వ్యక్తికి గాయాలు

కుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

స్థానిక మోడల్ కాలనీ సర్కిల్ వద్ద రెండు టువీలర్లు ఢీకొన్నసంఘటనలో వ్యక్తి గాయపడ్డాడు. మోట్లచేనుకు చెందిన శివరాం టువీలర్‌లో వస్తుండగా ఎదురుగా వచ్చిన మరో టువీలర్ అతన్ని ఢీకొంది. దీంతో గాయాలపాలైన శివరాంను స్థానికులు చికిత్సకై ఆస్పత్రికి తరలించారు.

రెస్కో ఉద్యోగాలు విక్రయించే సంస్థ కాదు - రెస్కో ఛైర్మన్

కుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

కుప్పం గ్రామీణ విద్యుత్ సహకారసంస్థ (రెస్కో)ఉద్యోగాలు విక్రయించేసంస్థ కాదని రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన మహాజనసభలో ఆయన ప్రస ంగించారు. గత వైఎస్సార్సీ పాలనలో రెస్కోను భ్రష్టు పట్టించారన్నారు. రెస్కో పరిధిలో ఇష్టారాజ్యంగా ఉద్యోగాలు ఇచ్చుకున్నారన్నారు. సంస్థకు ఎంతమంది ఉద్యోగులు అవసరమో అంతమ ందే ఉండాలన్నారు. అప్పట్లో కొందరు అధికారులు కళ్లు మూసుకుని పనిచేశారని పేర్కొన్నారు. రెస్కో సంస్థ 856 కోట్ల బకాయిలు ఉన్నదన్నారు. 2021నుంచి ఆర్ఇసి లైసెన్స్‌కూడా రెన్యువల్ చేయక అలాగే వదిలేశారన్నారు. దీంతో 7రూ.లకు ఒక యూనిట్ కొనుగోలు చేసి ప్రజలకు1.45రూ.లకు అందించాల్సివచ్చిందన్నారు. దీ ంతో ఏటా 25కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు. రెస్కోను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, వినియోగదారులపై ఉందన్నారు. రెస్కో ఎండి సోమశేఖర్ వార్షిక నివేదికలు, బైలా సవరణ తదితరాలపై వివరించారు. సమావేశంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, రెస్కో డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, రెస్కో అధికారులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి

- జిఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి మేలు

చిత్తూరురూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త:

రాష్ట్రం, కేంద్రంలోని కూటమి ప్రభుత్వాలు మహిళా పక్షపాతులనీ, మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. సోమవారం చిత్తూరు కొంగారెడ్డిపల్లె కూరగాయల మార్కెట్ వద్ద చిత్తూరునగరపాలనసంస్థ, ఐఓసిఎల్ రిటైల్ అవుట్‌లెట్ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరపాలకసంస్థ, ఐఓసిఎల్ పెట్రోల్ బంక్ నిర్మాణం ద్వారా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుందని, ఖాళీ స్థలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆదాయం పెంచుకోవాలన్నారు. కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ చిత్తూరునగరంలో 15 కోట్లతో సిమెంట్‌రోడ్డు కాలువలు నిర్మించినట్లు పేర్కొన్నారు. అనంతరం జీఎస్టీ 2.0 సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కరపత్రాలను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఇతర ప్రజాప్రతినిధులతో కలసి ఆవిష్కరించి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్లు రాజేష్‌కుమార్‌రెడ్డి, ఆర్ చంద్రశేఖర్, రమేష్‌నాయుడు, ఐఓసిఎల్ డివిజనల్ రీటైల్ సేల్స్ హెడ్ జయంత్ కుమార్ రమాకాంత్, డిజిఎం (ఆర్ఎం) మురళీధర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మెన్ త్యాగరాజులు, సహాయ కమీషనరు ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బిఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే గాంధీ, ఏసిపి నాగేంద్ర, ఎంహెచ్‌వో డా. లోకేష్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ పై అవగాహన అవసరం : ఎంపిడివో

వెదురుకుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

ప్రజలకు జీఎస్‌టీ పై అవగాహన కలిగి ఉండటం అవసరమని వస్తువుల కొనుగోలులో వసూలు చేసే పన్నుల వివరాలు తెలుసుకోవాలని ఎంపిడివో నాగమణి పేర్కొన్నారు. ప్రభుత్వం నడలించిన జీఎస్‌టీ పన్నుల పై అవగాహన కల్పించడం కొరకు క్షేత స్థాయిలు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వెదురుకుప్పం పంచాయితీలో ఇంటింటికి వెళ్ళి ప్రజలకు ప్రభుత్వం తగ్గించిన జీఎస్‌టీ పన్నుల వివరాలు తెలిపారు. ప్రభుత్వం పేదలు కొనుగోలు చేసే కొన్ని నిత్యావసర వస్తులు, మహిళలు ఉపయోగించే వస్తువుల పై పన్నుల శాతం తగ్గించడం జరిగిందని తెలుసుకోవాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళ సాధికారితే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

: జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జగదీష్ నాయుడు

వెదురుకుప్పం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త

మహిళ సాధికారితతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావించారని జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీష్ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం పురస్కరించుకుని వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామసాని చంగా రెడ్డి,గంగాధర నెల్లూరు ఇన్‌చార్జీ రాజేంద్రన్, వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షులు బోడి రెడ్డి అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోమశేఖర్‌రాజు, నాయకులు శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బాలాజీ రెడ్డి, గోపి, వివిధ మోర్చా అధ్యక్షులు రామకృష్ణా రెడ్డి, ప్రకాష్, మురళి, నరసింహా రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, ప్రభాకర్‌రాజు, హనుమంత రెడ్డి, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి డికెపల్లి మాజీ సర్పంచ్‌చే అంత్యక్రియలు

కుప్పం, సెప్టెంబర్ 29ప్రభాతవార్త

డికెపల్లి మాజీ సర్పంచ్ డివి సుబ్రమణ్యం (డికెపల్లి మణి) మరోమారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. రైల్వే స్టేషన్ వద్ద ఇటీవల మృతి చెందిన ఓ అనాథ శవం కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఉండగా అతనికి సంబంధించి ఎవరూ రాలేదు. దీంతో పోలీసులు, ఆస్పత్రి వారి సూచనలతో డికెపల్లి స్మశాన వాటిక వద్ద అనాథ శవానికి డికె పల్లి మణి దగ్గరుండి అంత్యక్రియలుచేయించారు.

ప్రజల్లోకి సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్

- వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ రవీంద్రనాధరెడ్డి

చిత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ రవీంద్రనాధరెడ్డి, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్‌లు పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం పిఆర్పీలు, సిఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ రవీంద్రనాధరెడ్డి మాట్లాడుతూ నూతన జిఎస్టీ శ్లాబులు, సేవింగ్స్ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. దీనికోసం నిర్దేశించిన షెడ్యూల్ మేరకు అన్ని డివిజన్లలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాల కోసం డివిజన్ల స్థాయిలో ప్రత్యేక షెడ్యూల్ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ డిప్యుటీ కమీషనర్ పరదేశినాయుడు, అసిస్టెంట్ కమీషనర్ మహేష్‌కుమార్, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ ప్రసాద్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఇన్‌ఛార్జీ సిఎంఎం గణేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విస్తృతంగా సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు

- కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

జిల్లాలో సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశమందిరంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ నూతన జిఎస్టీతో వివిధ పంటల వారీగా సూక్ష్మ సేద్యం సాగు చేసే రైతులకు కలిగే ప్రయోజనాలను ఉద్యానశాఖ అధికారులు వివరించాలన్నారు. జిల్లాలో అక్టోబర్ 19వ తేదీ వరకు సూపర్ జిఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతి వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంటల సాగుకు యూరియా కొరత

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ధ్వజం

యాదమరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: యాదమరి మండల పరిధిలో రైతులు పంటల సాగుకు అవసరమైన యూరియా లభ్యం కావ డం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. యాదమరి ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశభవనంలో ఎంపిపి సురేష్‌బాబు అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ రైతులు పంటు సాగు చేసి యూరియా కోసం అల్లాడే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ అధికారి దీప మాట్లాడుతూ మండలంలో సాగు చేసిన పంటలకు 3 టన్నులు అదనంగా ఇప్పటి వరకు యూరియా పంపిణీ చేసినట్లు వివరించారు. తెల్లరాళ్ళపల్లి సర్పంచ్ భజలింగం ట్రాన్స్‌కో అధికారులపై ధ్వజమెత్తారు. ఈ విషయంపై ట్రాన్స్‌కో ఎఇ గుర్రప్ప మాట్లాడుతూ వ్యవసాయానికి ప్రత్యేక విద్యుత్ లైన్లు, గ్రామాల్లో మంచినీటి సరఫరాకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరేంద్ర, తహసిల్దారు పార్థసారధి, సింగిల్‌విండో ఛైర్మన్ చిత్రానాయుడు, మండల అధికారులు, ఎంపిటిసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు హాజరయ్యారు.

గణనాథుని దర్శించుకున్న మాజీ ఎంపీ గల్లా జయదేవ్

కాణిపాకం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా బ్యాటరీస్ అధినేత గల్లా జయదేవ్, తన కుమారుడు గల్లా సిద్ధార్థలు సోమవారం కుటుంబసభ్యులతో కలసి కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించు కున్నారు. ఆలయం వెలుపల పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఆధ్వ ర్యంలో స్థానిక టీడీపీ నాయకులు ఘనం గా స్వాగతం పలికారు. ఆలయంలో రాజగోపురం వద్ద ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ నూతన ఛైర్మన్ మణినాయుడు, మాజీ ఛైర్మన్ జగనా ్నధరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మదుసూదన్‌రావు,ఆలయ సూపరెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్ పెక్టర్ బాలాజినాయుడు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధగిరి సన్నిధిలో జాతీయ కాపుసంఘం ప్రచార కార్యదర్శి

తవణంపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: అర్ధగిరి శ్రీవీరాంజనేయస్వామివారిని జాతీయ కాపుసంఘం కమిటీ ప్రచార కార్యదర్శి పి.గోపిరాయల్ సోమవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు, అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని ప్రత్యేపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ, ప్రసా దాలను అందజేశారు. వారివెంట మండల కాపు సంఘం నాయకులు డి.వెంకటేశ్వర్లు(చిన్న), మోహన్‌బాబు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దిగువమాఘంలో కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభం

తవణంపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

మండలంలోని దిగువమాఘంలో ఎస్సీ వాడలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని సోమవారం గుంటూరు మాజీ ఎంపి గల్లా జయదేవ్ పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌తో కలసి ప్రారంభోత్సవం చేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం సుమారు 20 లక్షల రూపాయల ఎంపీలాడ్స్ నిధులతో కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించారు. ఈభవనాన్ని సోమవారం గల్లా జయదేవ్, మురళీమోహన్‌లు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, ప్రధాన కార్యదర్శి మధుకుమార్ యాదవ్, కాణిపాకం ఆలయ ఛైర్మన్ మణినాయుడు,బంగారుపాళ్యం ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు,సర్పంచ్ గోపీ, నాయకులు హరిబాబునాయుడు, దిలీప్, కుమార్‌నాయుడు, అరగొండ రఫుపతి,షబ్బీర్‌బాషా, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ నారీ స్వస్థత పరివార్ అభియాన్ కార్యక్రమం

పూతలపట్టు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అనంతపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ మాసలమణి ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ నారి స్వసక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు జిల్లా కోర్డినేటర్ డాక్టర్ గిరి డాక్టర్ వెంకటేశ్వరరావు హాజరై ప్రజలు రక్తపోటు మధుమేహం నోటి కాన్సర్ రొమ్ము కాన్సర్ గర్భశాయ కాన్సర్ రాకుండా మహిళలు జాగ్రత్త వహించాలని తగు సలహాలు చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గుంటూరు మురళి, చంద్రమౌళి, వైద్యులు డాక్టర్ నాన్సి గ్రేస్, జయశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మినారాయణ, ఎంఎల్‌హెచ్‌పిఎస్ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సిపి నాయకుల సంబరాలు

తిరుపతి డివిజన్

శివయ్య సేవలో జడ్జి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు జడ్జి రంజన్‌శర్మ కుటుంబసభ్యులతో హాజరయ్యారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఎఇఒ మోహన్,ఎపిఆర్ఓ రవిలు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాయల దర్శనం ఏర్పాటు చేసారు.టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వెంకటస్వామిలు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వాగతం పలికిన వారిలో జడ్జిలు శ్రీనివాస్ నాయక్, బేబీరాణి, కోర్టు ఎపిఆర్ఓ రవిలు పాల్గొన్నారు.

వాసవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: బహదూరుపేటలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో సోమవారం మాజీ శాసనసభ్యుడు బలిజయ్యపు మధుసూధనంరెడ్డి, వారి సహాచరులు దర్శించుకొని పూజలు జరిపారు. వారికి ఆలయ మర్యాదలతో కమిటి చైర్మెన్ రాజేష్,అధ్యక్షుడు పురుషోత్తంల పర్యవేక్షణలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిటి నిర్వాహకులుప్రత్యేక పూజలు జరిపారు మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నారు. కమిటి సభ్యులు కొత్తసురేష్‌బాబు, వడ్లపూడి మధు, సుబ్బారావు, ముచ్చిలి నాగేశ్వరరావు,మోహన్, బాబు, పులిరామచంద్రయ్య, సురేష్, మున్నారాయల్, జయశ్యాం, జివికె రెడ్డి, యశ్వంత్,మురళి,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కలుజు మరమ్మతులు

శ్రీకాళహస్తి రూరల్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త : ఏర్పేడు మండల కేంద్రానికి సమీపంలోని చెరువు కలుజు కాలువ పూర్తిగా ముళ్ళ పొదలు,పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. ఈ దుస్థితిని గుర్తించిన మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి సారధ్యంలో అధికారులు మరమ్మతులు చేపట్టారు. సోమవారం అధికారులను సమావేశం పరచి పనులను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచుల సంఘాధ్యక్షుడు నల్లపాళం శివయ్య, పంచాయతీ కార్యదర్శులు గాలి కృష్ణవేణిలతో కలసి పనులను చేపట్టారు. చెరువు నిండితే కలుజు నీరు గ్రామం మీదకు వస్తుందనే భావంతో ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకొని కాలువ సర్వే మేరకు మరమ్మతులు చేపట్టామన్నారు.

గుర్రప్పస్వామి పొంగళ్ళు

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం పాతవీర పురంలో వెలసిన గుర్రప్పస్వామికి సోమవారం పొంగళ్ళు పెట్టారు. సోమవారం కొంగరవారి సారధ్యంలో ధార్మిక కార్యక్ర మాలను ఏర్పాటు చేసారు. ఐదేళ్ళుకొక మారు నిర్వహించేఈ కార్యక్రమాలకు కొంగర వారు హాజరై మొక్కులు తీర్చుకొవటం ఆనవా యితి. సోమవారం మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నదానం జరిపారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిధిగా డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం హాజరయ్యారు. సిపాయి సుబ్రమణ్యంకు ఆలయ మర్యాదలతో సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిటిసి మునిరత్నంరెడ్డి మాజీ జడ్ పిటిసి మునిరంగారెడ్డి, కొంగర దాము,కొంగర రవి,మునస్వామిరెడ్డి,మునిరత్నంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంతాపం...పరామర్శ

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఎగువపీఢ పంచాయతీ వైకాపా సీనియర్ నాయకుడు మునిరామయ్య ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గ్రామంలో హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న మునిరామయ్య హఠాన్మరణం పార్టీకి తీరని లోటు అని మధుసూధనంరెడ్డి అన్నారు.ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూధనరెడ్డి, నారాయణ,మహేష్, కోటేశ్వరరావు, గున్నయ్య, ప్రతాప్,సుబ్రమణ్యం తదితరులున్నారు.

పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి : ఎమ్మెల్యే

తిరుపతి విద్య,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న జనసేన అధ్యక్షులు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలంటూ అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసైనికులతో కలిసి కొబ్బరి కాయలు సోమవారం మధ్యాహ్నం కొట్టారు. పవన్ కళ్యాణ్ వైరల్ ఫీవర్‌తో గత ఐదు రోజులుగా బాధపడుతుండటంతో శ్రీవారికి ఎమ్మెల్యే నేతృత్వంలో జనసైనికులు మొక్కులు చెల్లించుకున్నారు. పవన్ కళ్యాణ్ త్వరగా కొలుకుని ప్రభుత్వ,పార్టీ కార్యక్రమాల్లో యధాతథంగా పాల్గొనే శక్తి ఆయనకు ఇవ్వాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, బండ్ల లక్ష్మీపతి, హరిశంకర్,కెఎంకే లోకేష్,దినేష్ జైన్, ఆముదాల వెంకటేష్, రమేష్ నాయుడు, బాలిశెట్టి కిషోర్,గంగమ్మ గుడి పాలకమండలి సభ్యులు మాధవీలత, రుద్ర కిషోర్,చందు, కిషోర్,మునస్వామి, కొండా రాజమోహన్, సుమన్,శిరీషా,రాధ తదితరులు పాల్గొన్నారు.

పీసి రాయలు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

తిరుపతి విద్య, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: పద్మభూషణ్ రాజశ్రీ బిర్లా పుట్టిన రోజులు పురస్కరిం చుకొని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు సోమవారం అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ మాట్లాడు తూ ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యవస్థకు డైరెక్టర్లు ఉన్న రాజశ్రీ పేదలకు విద్య వైద్యాన్ని దగ్గర చేసేందుకు కొట్లాది రూపాయలు వెచ్చిస్తుందన్నారు. కుమార మంగళం బిర్లా చైర్మన్గా ఉన్న ఆదిత్య బిర్లా సంస్థ 48 దేశాలలో 60 శాతానికి మించి వ్యాపారాలు సాగిస్తుందన్నారు. ఆ సంస్థలో సుమారు రెండు లక్షల మంది పైగా ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సామంచి శ్రీనివాస్,బండి మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రౌడీగా మారిన ఒన్ టౌన్ సీఐ

తిరుపతి హెల్త్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీ కాళహస్తి ఒన్ టౌన్ సీఐ గోపి రౌడీ మారా రని, ఎవరిని బడితే వారిని విచక్షణా రహిత ంగా కొడుతూ తానే శ్రీకాళహస్తి ప్రజలను, యువతను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని శ్రీకాళహస్తికి చెందిన బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు బాధితుడు భరత్ నాయుడు, వారి కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వారి కుటుంబ సభ్యులతో బాధితుడు భరత్ నాయుడు మాట్లాడుతూ రాత్రి వేళలో తాను ఒంటరిగా వెళుతున్న సమయంలో వైసీపీ గుండాలు కొంత మంది వచ్చి అడ్డగించి తనపై దాడికి దిగడం జరిగిందన్నారు. దీనిపై పోలీస్టేషన్‌కు వారిపై ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళ్ళిన తనను అందరిని తరిమి కొట్టి తనను మాత్రం లోపలికి లాక్కొని ఏమీ విచారించకుండా గొడ్డును బాదినట్లు శరీరమంతా లాఠీ విరిగేంత నోటిలో, ముక్కులో నెత్తురు వచ్చే వరకు కొట్టి భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన శ్రీకాళహస్తి పట్టణంలో సంచలనం అయిందన్నారు. గతంలో జరిగిన సంఘటనలు గుర్తుపెట్టుకొని తనను కొట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని సీఐ గోపిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుని ఇలాంటి సంఘటనలు శ్రీకాళహస్తిలో పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ స్థాయి కరాటేలో రెండు పతకాలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: పట్టణంలో బిపి అగ్రహారంలో వున్న విజయవాణి ఈ టెక్నో, ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన చంద్రమౌళి జాతీయ స్థాయిలో కరాటేలో రెండు పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రమౌళికి మార్గనిర్దేశం చేసిన సుధాకర్‌ను ఆయన ప్రత్యేక అభినందించారు. భవిష్యత్తు మరెన్నో పతకాలు సాధించాలని హెడ్‌మిస్ట్రెస్ శ్యామలరెడ్డి అన్నారు.

పేదలకు భూ పంపిణీ చేపట్టండి : ఎమ్మెల్యే

సత్యవేడు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు, భూ సమస్యలపై డీఆర్‌వో అభివృద్ధి పనులపై డీపీవోకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతిపత్రం అందించారు. నిరుపేదలకు భూ పంపిణీ చేపట్టాలని ఎమ్మెల్యే తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరులు, డీఆర్‌వో నరసింహులను కలసి కోరారు. సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని కలెక్టర్, డీఆర్‌వోలను కలసి పేదలకు భూ పంపిణీ తో పాటు సత్యవేడు నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు మండలం ఎస్ఎస్‌బీ పేటలో సుమారు 200 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని, ఈ భూమిని అదే గ్రామం, దళితవాడలలో భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కలెక్టర్, డీఆర్‌వోలను కోరారు. అలాగే నీరువాయి దళితవాడకు చెందిన సీజేఎస్ఎఫ్ భూములను వారికే పంపిణీ చేయాలని వారికి తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, వంతెనలకు త్వరగా నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. ఇలాగే పిచ్చాటూరు వయా కేవీబీ పురం శ్రీకాళహస్తి మార్గంలో ఆర్టీసీ బస్సు సమస్య తీవ్రంగా ఉందని వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జగదీష్‌ని ఎమ్మెల్యే కోరారు. తన వినతులకు జిల్లా కలెక్టర్, డీఆర్‌వో, డీపీవోలు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్మరాజు, మణి, రమేష్, బాలాజీ, ప్రవీణ్, నాథముని తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట : ఎమ్మెల్యే

కేవీబీ పురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: తమ కూటమి ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. సోమవారం కేవీబీ పురం వెలుగు కార్యాలయంలో జరిగిన డ్వాక్రా అక్కా, చెల్లెమ్మలకు స్త్రీ నిధి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వెలుగు ద్వారా డ్వాక్రా అక్కా, చెల్లెమ్మలకు రుణాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలకు రూ.2 కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేవీబీపురం2: డ్వాక్రా మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

శ్రీ సరస్వతీదేవి అలంకరణలో శ్రీ మానసాదేవి

పుత్తూరు రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని రైల్వే కోటర్స్ సమీపంలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు సందర్భంగాశ్రీ మానసాదేవి అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలోని వినాయక స్వామికి సుబ్రహ్మణ్యేశ్వరుడికి నాగాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. పుత్తూరు పట్టణానికి చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ హౌసింగ్‌లోన్ అడ్వయిజర్ డిల్లీబాబు, రేవతి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

శరవణను సత్కరించిన శ్రీశ్రీ కళావేదిక

సత్యవేడు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: సత్యవేడు మండలానికి చెందిన బిలీవ్ ఎఫెక్ట్ ట్రస్టు అధినేత శరవణను హైదరాబాద్‌కు చెందిన శ్రీశ్రీ కళావేదిక సాహితీ కిరీట అవార్డు ఇచ్చి సత్కరించింది. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో శ్రీశ్రీ కళావేదిక 155వ సాహితీ కిరీట అవార్డు ప్రధాన ఉత్సవంలో భాగంగా శరవణకు ఈ అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇదే సందర్భంలో శరవణ లక్ష్మణ్‌తో కలసి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ చేతుల మీదుగా తన నూతన గ్రామీణ పాటల ఛానల్ అయిన లాసా ట్యూన్స్ లోగోను ఆవిష్కరించారు.

సరస్వతీదేవి అలంకరణలో శ్రీ సంతోషిమాత

చంద్రగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: సరస్వతీదేవి అలంకరణలో శ్రీసంతోషి మాత భక్తులకు దర్శన మిచ్చారు. స్థానిక ఆర్ఎఫ్ రోడ్డులోని శ్రీశ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో వెలసియున్న శ్రీసంతోషిమాత శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు సోమవారం చదువుల తల్లి సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో రిటైర్డ్ టీచర్ ఎస్.అక్కులప్ప చంద్రకళ దంపతులు 200 విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ దాత రిటైర్డ్ హెచ్ఎం యారాశి చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో మరకతశక్తి కాళీమాత

రామచంద్రాపురం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: రాయలచెరువు సమీపంలో వెలసియున్న శక్తి పీఠంలో సోమవారం శ్రీతారానీల సరస్వతీదేవి అలంకరణలో మరకతశక్తిమాత భక్తులకు దర్శనమిచ్చారు. కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో రమ్యానందభారతి స్వామిని అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసినీ పూజ చేశారు. జగద్గురువులు సిద్దేశ్వరనంద భారతిస్వామి ఆధ్వర్యంలో 10 సంవత్సరాల లోపు విద్యార్థు లచే అక్షరాభ్యాసం చేయించారు. కళాకారులచే గానకచ్చేరి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పౌరుల హక్కులపై అవగాహన సదస్సు

సత్యవేడు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: సత్యవేడు మండలంలోని వెంకటరాజుల కండ్రిగ ఎస్సీ కాలనీలో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరులు ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవ సమావేశం నిర్వహించారు. సత్యవేడు మండలంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన ఈ సమావేశానికి ఇన్‌చార్జి ఎంపీడీవో త్రివిక్రమ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డీటీ వెంకటేశ్వరులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమానమైన హక్కులను ఇచ్చిందన్నారు. ప్రతి పౌరుని హక్కు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. స్థానికంగా అంటరానితనం, విరుద్ధమైన కార్యక్రమాలకు ఎవరూ పాల్పడకూడదన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు మాట్లాడుతూ బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించకూడదన్నారు. స్థానిక పోలీస్ కానిస్టేబుల్ ప్రతాప్ మాట్లాడుతూ ఇతరుల ప్రాథమిక హక్కులను ఎవరు అడ్డగించరాదన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ జనరల్ ఏడీసీ బీటీ ప్రకాష్, సర్పంచ్ భర్త సుధాకర్ రాజు, వీఆర్‌వో జగదీష్, వీఏవోలు రత్నం, విజయకుమార్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

విజయబాబుచే వీల్‌చైర్ వితరణ

వడమాలపేట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి విజయబాబు వడమాలపేటలోని ఒక దివ్యాంగురాలికి వీల్‌చైర్ వితరణగా ఇచ్చారు. తాను ఇచ్చిన హామీ మేరకు స్థానిక గుంటకట్ట వీధిలో నివసిస్తున్న లక్ష్మి కుమార్తె లిఖిత అనే దివ్యాంగురాలికి సోమవారం ఆయన వీల్‌చైర్ అందించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు తమకు చేతనైనంత లో పేదలకు ముఖ్యంగా దివ్యాంగులకు సహాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పూల ప్రవీణ్, జడ్పీ హైస్కూలు కమిటీ చైర్మన్ షబ్బీర్, నాయకులు కృష్ణ ముదిరాజ్, కిట్టిరాయల్, శివకుమార్ రాయల్, తులసి కుమార్, మండల అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు గురవయ్య, లోకేష్, యూత్ లీడరు బబ్లు తదితరులు పాల్గొన్నారు.

సరస్వతి దేవి అలంకరణలో శ్రీమూలస్థాన ఎల్లమ్మ

తిరుపతిరూరల్,సెప్టెంబర్29 ప్రభాతవార్త: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం శ్రీమూలస్థాన ఎల్లమ్మ సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతిరూరల్ తుమ్మలగుంట చెంచువారి కాలనీలో వెలసిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్త బిరుదాల సిద్దారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉభయదారులు దేవాడి రవీంద్రారెడ్డి, శైలజ, సింధుషారెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, రియాన్స్ రెడ్డి, సుప్రియ, ముక్తిదా, సుకుమార్, ప్రీతిస్‌లకు ధర్మకర్త బిరుదాల సిద్దారెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందజేసారు.

సరస్వతి దేవి అలంకరణలో శ్రీశక్తి చాముండేశ్వరిదేవి



తిరుపతిరూరల్,సెప్టెంబర్29 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రులలో భాగంగా ఎనిదోవ రోజు శ్రీశక్తి చాముండేశ్వరి దేవి సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారము, హోమం నిర్వహించారు. ఉభయ దారులుగా మాధవి, వెంకటరామిరెడ్డి, శైలజ, రాజగోపాల్, అనిత, నాగరాజు, ఎన్వీ నారాయణ, శాంత, లీలావతి, భాస్కర్, విష్ణుచంద్ర మూర్తి, అన్నపూర్ణ, సునీత, కిరణ్‌కుమార్‌రెడ్డి, గోవిందరెడ్డి, మంజుల తదితరుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేసారు. ఉభయదారులకు ఆలయధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి చీరతో పాటు అమ్మవారికి తీర్థప్రసాదాలు అందజేసారు.

స్మశాన స్థలం కబ్జాకు పాల్పడుతున్న...

డిప్యూటీ మేయర్‌పై చర్యలు తీసుకోవాలి!

తిరుపతి,సెప్టెంబర్29 ప్రభాతవార్త: ముత్యాలరెడ్డిపల్లి మారుతీనగర్‌లో వున్న స్మశాన స్థలంపై కన్నెసిన డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణపై చర్యలు తీసుకోవాలని ముత్యాలరెడ్డిపల్లి స్థానికులు, స్థానిక ప్రజాప్రతినిధులు డిమాండ్ చేసారు. ఓ ప్రజాప్రతినిధిగా ఉంటూ స్మశానస్థలం ఆక్రమణను ప్రోత్సహి ంచడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా డిప్యూటీ మేయర్ ప్రవర్తించడం హేయమైన చర్య అన్నారు. దశాబ్దాల నుంచి స్మశానంగా ఉన్న స్థలాన్ని ఫేక్ డాక్యుమెంట్స్‌తో కబ్జాకు పాల్పడటం విచారకరమని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానికులు స్మశానస్థలం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేసారు. స్మశానం స్థలం కాపాడాలని స్థానికులు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మతో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. ఇప్పటికే స్మశాన స్థలం ఆక్రమణకు గురి కాకుండా ప్రహారీ గోడ ఏర్పాటుకు టెండర్లు పిలిచి, పనులు కూడా ప్రారంభించినట్లు తెలిపారు. దొడ్డిదారిన డిప్యూటీ మేయర్ అయిన మునికృష్ణ దొడ్డిదారిన స్మశాన స్థలం కొట్టేయడానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి, కార్పోరేటర్లు, బాబాయి, ముత్యాలరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాలను తీసుకోండి

- అక్టోబరు 4న పేర్ల నమోదు...7న విజయవాడలో మంజూరు - రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ సెక్రటరీ పేరం శివ పిలుపు

తిరుపతి హెల్త్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ సహకారాలతో కేంద్ర, రాష్ట్రంలోని చెవిటి, మూగ, వికలాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలను అందజేస్తున్నట్లు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ సెక్రటరీ పేరం శివ నాగేశ్వరగౌడ్, మాజీ మంత్రి పరసారత్నం, ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేరం శివ నాగేశ్వర గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా కృత్రిమ అవయాలను అందజేయనున్నామని, చెవిటి, మూగ, వికలాంగుల వారి ఆధార్ కార్డులను జిరాక్స్ చేసి ఆ జిరాక్స్‌లోనే వారి అడ్రస్లను రాసి అక్టోబరు 4వ తేదిన సాయంత్రం 3 గంటలకు తుడా కచ్చపీ ఆడిటోరి యంలో ఇవ్వాలని రామదాస్ అత్వాల్ చేతులు మీదుగా అందజేయనున్నారని చెప్పారు.ముందుగా ఆడిటోరియంలో డాక్టర్ల పర్యవేక్షణలో చెవిటి, మూగ, వికలాంగులకు, కళ్ళులేని వారి స్థితిగతులను పరిశీలించి, కొలతలను తీసుకుని తిరుపతి జిల్లా కలెక్టర్ ద్వారా, వారి సూచనలు,సలహాలు మేరకు విజయవాడలో అక్టోబరు 7వ తేదిన జరిగే కార్యక్రమంలో కేంద్ర సాంఘిక సంక్షేమ, అభివృద్ధి శాఖామంత్రి మరిన్ని వివరాల కోసం, పేర్ల నమోదు కోసం 9908499111, 8886386666 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్, మాజీ మంత్రి పరసా రత్నం, ఎన్. శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త జిఎస్‌టి మేరకు ధరలు నిర్ణయించాలి

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: కొత్త జిఎస్‌టి మేరకు వినియోగ దారులకు వ్యాపారులు వస్తువులు సరఫరా చేయాలని చైతన్యవంతుల్ని చేయాలని సోమవారం వాణిజ్యపన్నుల శాఖాధికారులు పిలుపు నిచ్చారు.మున్సిపల్ కార్యాలయం వద్ద వివిధ శాఖల అదికారులు మున్సిపాలిటికి వచ్చిన ప్రజలకు సమాచారం అందించారు. ఈ మేరకు శ్రీకాళహస్తి సర్కిల్ డెప్యూటి అసిస్టెంట్ కమిషనర్ ఏ.స్వరాజ్యలక్ష్మీ అధ్యక్షతన అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఆమె మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జిఎస్‌టికి సంబంధించి గతంలో నాలుగు శ్లాబులుగా విధిస్తున్న పన్నులను నిరుపేదలకు అందుబాటులోకి తీసుకురావటానికి రెండుగా కుదించారన్నారు. గతంలో 28శాతం ఉన్న శ్లాబ్‌ను 18శాతానికి 12శాతం శ్లాబ్‌ను 5 శాతానికి కుదించారన్నారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో స్వరాజ్యలక్ష్మీతో పాటు జిఎస్‌టిఓ ఏ.మనోహర్, ఎఇఒ ఎం.హరిబాబు, నాయక్,రవి చంద్రారెడ్డి, మున్సిపల్ కమిషనర్ భవాని ప్రసాద్, చుట్టుపక్కల మండలాలకు చెందిన ఎంపిడిఓలు నిత్యం పర్యవేక్షించాలని దుకాణం దారులకు చైతన్య పరచాలని సూచించారు. దుకాణాల వద్ద కొనుగోలు దారులకు అవగాహన కల్పించాలన్నారు.

లోక కళ్యాణ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి!

లోక్ కళ్యాణ్ మేళ

వైసిపి కార్యకర్తలపై దాడులు పెరిగాయి: నేదురుమల్లి

వెంకటగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: కూటమి నాయకుల అరాచకాలను డిజిటల్ బుక్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నమోదు చేయాలని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్కును ఆయన ప్రారంభించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై అక్రమ కేసులు దాడులు పెరిగాయని తెలిపారు. డిజిటల్ బుక్‌లో నమోదు చేసిన వివరాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు కూటమి నాయకులు మళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి తప్పించుకోవాలంటే జరగదని తెలిపారు. అధికారులు రిటైర్ అయిన వారిని వదిలేది ఉండదని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. 2027 లో జరగబోవు జెమిలి ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను అప్పటి ఎమ్మెల్యే ఆనం రామ్‌నారాయణరెడ్డి ఆపించారని విమర్శించారు. తాను ఎప్పుడు అభివృద్ధికి అడ్డు తగలలేదని చెప్పారు. మున్సిపాలిటీలో ఉన్న కౌన్సిలర్లు అందరూ వైసిపి వారిని 40 లక్షల రూపాయలు మున్సిపాలిటీ నుండి ఇస్తే జాతరలో వారిని అవమానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్ వై జెడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ మాజీనక్క వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ ఎంఏ నారాయణ, గోపాలకృష్ణ, ధనియాల రాధా, పూజారి లక్ష్మి, శంకరయ్య, మండల కన్వీనర్లు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ వైభవం...ఉత్సవ శోభితం

కోట,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: దసరాను పురస్కరించుకుని దేవీ వరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఏనిమిది రోజు సోమవారం మండలంలో పలు ఆలయాలు,మండపాల్లో అమ్మవారిని వేర్వేరు రూపాల్లో అలంకరించారు. మండల పరిధిలోని గూడలి గ్రామంలో రామలింగ చామండేశ్వరదేవి కి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. మూలా నక్షత్రం వేళ అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వచ్చారు. గూడలిలో ఈ ఉత్సవాలు ఆలయ ధర్మకర్త ఆశం శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. కోటలో వైష్ణవిదుర్గా దేవి భక్తులకు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనిమిచ్చారు. అక్కడ ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ఉత్సవాలు జరుగుతున్నాయి.

విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఏర్పాటు

వెంకటగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: కర్ణకమ్మవీధి శంకర మఠం నందు విశ్వహిందూ పరిషత్ వెంకటగిరి ప్రఖండ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. వెంకటగిరి ప్రకండ నూతన అధ్యక్షులుగా ఎస్ వెంకట శర్మ, ఉపాధ్యక్షులుగా అద్దంకి హేమ గాంధీ, కార్యదర్శిగా అలీమిలి మల్లికార్జున, సహ కార్యదర్శిగా కాసుల సుధాకర్, కోశాధ్యక్షులు కలపాటి హనుమంత్, జిల్లా ధర్మాచార్య సంపర్క్ నగ్రా రవి,లీగల్ సెల్ దుప్పటి నాగమోహన్, సత్సంగ్ ప్రముఖ సుంకర రవి, విజయ్ కుమార్, విశేష సంపర్క్ చేవూరి రవీంద్ర, సేవా ప్రముఖ పొనుగోటి నరసింహారావు, గోరక్ష ప్రముఖ యారం శ్రీనివాసులు, అర్చక మటమందిర్ ప్రముఖ కిషోర్, గీతా ప్రముఖ అవ్వారు శ్రీనివాసులు, సామాజిక సమరసాత సాగి మురగయ్య, బజరంగ్ దళ్ అబ్బు ఋషి, ప్రసార ప్రముఖ తులసీరామ్ ఎందుకోవడం జరిగింది.

మండుతున్న గుమ్మడికాయ ధరలు

బాలాయపల్లి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: దసరా పండుగను పురస్కరించుకొని గుమ్మడికాయలు ధరలు పండుతున్నాయి. విజయదశమి రోజు ప్రతి ఒక్కరూ వాహనాలకు గుమ్మడికాయలు కొడుతుండడం వల్ల వీటి ధరలు ఆకాశాన్ని ఉంటాయి. కిలో 20 రూపాయల లెక్కన చిన్న గుమ్మడికాయ కూడా వంద రూపాయలు ధర పలుకుతోంది. అయితే కొనుగోలు దారిలో ధర ఎక్కువగా ఉందని ఆందోళన చెందుతున్నారు. దసరాకు గుమ్మడికాయ కొట్టక తప్పదని కొంటున్నారు. మార్కెట్లో గుమ్మడికాయలు ఎక్కువగా వచ్చిన ధరలు మాత్రం తగ్గలేదు.

ముట్టెంబాక గ్రామంలో సివిల్ రైట్స్ డే

వాకాడు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మండలంలోని ముట్టెంబాక గ్రామంలోని సోమవారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంపీడీవో సాయి ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని స్వేచ్ఛ, సమానత్వం, హక్కులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ఎన్నో సమస్యలు ఉంటాయని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందన్నారు. తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు, గ్రామంలోని ఎలాంటి రెవిన్యూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంఈఓ నసీం అలి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్, వీఆర్వో హరిబాబు, ఏపీఓ విజయ, వివిధ శాఖల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

వాకాడు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: వాకాడు రెండవ సచివాలయంను సోమవారం ఎంపీడీవో సాయిప్రసాద్ తనిఖీ చేశారు. సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మూమెంట్ రిజిస్టర్లో ఎక్కడికి వెళ్లినా రాసి వెళ్లాలన్నారు, లేనియెడల షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు సచివాలయం సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికులపై దాడులు ఆపాలి : సిఐటియు

గూడూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ఇటీవల అనంతపురం గుంటూరు నగరంలో మున్సిపల్ కార్మికులపై జరిగిన దాడులు ఆపాలి అంటూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఏ.పీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా గూడూరులో సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయము ఎదుట నిరసన తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మపై జనసేన కార్పొరేటర్ దాడి చేసి నీచంగా మాట్లాడటం, సభ్య సమాజం సిగ్గుపడేలా వ్యవహరించడం, అదే విధంగా అనంతపురం నగరంలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో వాటర్ సెక్షన్‌లో పనిచేస్తున్న గౌరీ శంకర్‌పై అధికారులు అక్రమ కేసులు బనాయించి, పోలీస్ కేసు పెట్టేందుకు కుట్రపూరితంగా వ్యవహరించడే అన్నారు. కార్మికులుపై దాడి చేసి వారిపై ఒత్తిడి పెంచి, నిర్బంధంగా పనులు చేయించడం వంటివి వెంటనే మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు బి.రమేష్, భూలోక మురళి, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిఐటియు ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య, సహాయ కార్యదర్శి ఎన్. వెంకటరమణ, జి.మణి, శాంతి వర్ధన్, డి.మణెమ్మ, కె.విజయ బి.పెంచలమ్మ, కె.పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

చిన్న వ్యాపారాలకు ఉపాధికి రుణాలు కమిషనర్

వెంకటగిరి, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: చేత్తావెదారం ఏరుకొని జీవించే వారికి ఉపాధి కోసం రుణాలు ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నమస్తే వేస్ట్ పిక్చర్ కాంపోట్ సంబంధించి నమస్తే కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నందు డంపింగ్ యార్డ్ చెత్త ఏరుకునే వారు,ఊరు, ఊరు, తిరిగి, ఆటోలో, మరియు తోపుడు బండిలో చెత్తలోని వేస్ట్ కలెక్ట్ చేసి, వారు ఎంఆర్ఎఫ్ కూలీలు,ఆర్ఆర్ ఆర్ సెంటర్లో పనిచేసేవారికి ఉపాధి రుణాలు మంజూరీ చేయబడతాయన్నారు. శానిటర్ ఇన్స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో నమస్తే ప్రోగ్రామ్ గురించి అందరూ నమోదు చేసుకోవాలని 60 సంవత్సరాలు పైబడిన వారు తప్పకుండా జాయిన్ అవ్వాలని ఆర్బీఏ,పీఎఫ్ పెన్షన్ వసతి వుందని వివరించారు. ఏతా సాయి మాట్లాడుతూ ఈ పథకం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఇరుగు,పొరుగు వారుని ఈ కార్యక్రమంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి కోఆర్డినేటర్, వై.గౌరీ తిరుపతి కోఆర్డినేటర్ పార్వతి, డాక్టర్ సుబ్రహ్మణ్యం, శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్,వార్డు సెక్రటరీలు మరియు కార్మిక నాయకులు.కల్లూరు జాను, తదితర కార్మికులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

చట్టాల పై అవగాహన పెంచుకోవాలి : తహసీల్దార్

గూడూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు చట్టాల పై అవగాహన పెంచుకోవాలని గూడూరు తహసీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండల పరిధిలోని పారిచర్ల రాజు పాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ అన్నదమ్ములాగా ఉండాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమ లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, వెంకటేశ్వర్లు, ఇంచార్జి ఎంపిడిఓ మోహన్, ఏపీఎం బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు మేలు

గూడూరు, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: ప్రజలకు ఉపయోగకరంగా ప్రభుత్వం అనేక వస్తువులపై జీఎస్టీని తగ్గించిందని దీనివల్ల పలు వస్తువులు తక్కువ ధరకే అందుబాటులోకి వచ్చాయని తగ్గిన జిఎస్టి గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాణిజ్య పనుల శాఖ తిరుపతి రీజనల్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ కమిషనర్ నాగేంద్ర వెల్లడించారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుండి వాణిజ్య పనుల శాఖ అధికారులు మరియు వ్యాపారస్తులతో కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాణిజ్య పనుల శాఖ తిరుపతి రీజనల్ ఎన్ఫోర్స్మెంట్ అడిషనల్ కమిషనర్ నాగేంద్ర మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉపయోగకరంగా అనేక వస్తువులపై జిఎస్టిని తగ్గించిందని దీనివల్ల పళ్ళు నిత్యవసర సరుకులు మందులు బేకరీ ఫుడ్స్ తక్కువ ధరకే లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పనులశాఖ గూడూరు అసిస్టెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, తహశీల్దార్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెల్ టాక్స్ ప్రాక్టీషనర్ కోటా సునీల్ కుమార్, వ్యాపారస్తులు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాలకు అధికారులు విధిగా హాజరు కావాలి

డక్కిలి,సెప్టెంబరు 29 ప్రభాతవార్త: మండల సర్వసభ్య సమావేశాలకు అన్నీ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో రవీంద్రబాబు తెలిపారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశాలకు పలుశాఖల అధికారులు హాజరకాలేదని చెప్పారు. వచ్చే సర్వసభ్య సమావేశాలకు ఎవ్వరైనా గైర్హాజరు అయితే వారిపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఎంపీపీ గోను రాజశేఖర్ మాట్లాడుతూ రానున్న రబీ సీజన్‌లో రైతులందరికి విత్తనాలు అందించే విధంగా వ్యవసాయశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి చెప్పారు. కాగా సమావేశం ప్రారంభం కాకముందు ఇటీవల మృతి చెందిన డక్కిలి వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, డి.వడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ చెంచమ్మలను స్మరించుకుంటూ సభ్యులు రెండు నిముషాలు పాటు మౌనం పాటించారు.ఇక సమావేశం సందర్భంగా ఇటీవల నూతనంగా ఎంపిక కాబడ్డ సొసైటీ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు,కాసరం చైతన్యారెడ్డి,రంగినేనిరాజా, పులి జనార్ధన్‌రెడ్డిలను ఎంపీటీసీ సభ్యులు సన్మానించారు.

రుద్రవరంలో పౌరహక్కుల దినోత్సవం

కోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మండలంలోని రుద్రవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం తహశీల్దార్ కె.జయజయరావు ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం బడుగు, బలహీనవర్గాలకు కల్పించిన హక్కులు, విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ సంస్థ ఏఇ భాస్కర్‌రావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత, వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్, విఆర్ఓలు పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కరించండి

కోట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మండలంలోని గూడలి పంచాయతీలోని ప్రకాశం కాలనీలో గత కొద్దిరోజులుగా మంచినీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ మేరకు సోమవారం గ్రీవెన్స్‌డేని పురస్కరించుకుని ప్రకాశంకాలనీ ప్రజలు ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరిస్తామని ఎంపిడిఓ కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఇదే విషయమై ఆ గ్రామ ప్రజాప్రతినిధి పల్లిముల్లు విజయసారధిరెడ్డిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా విద్యుత్ సమస్య కారణంగా రెండురోజులు నుంచి మంచినీటి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు.

సరస్వతీ అలంకారంలో శ్రీ కన్యకా పరమేశ్వరి

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మవారు సోమవారం శ్రీసరస్వతీ అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. గర్భాలయ పుష్పాలంకరణకు కె.శ్రీనివాసులు, దివంగత అయితా ఆనందకృష్ణయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు, దివంగత బయ్యా సురేష్ జ్ఞాపకార్థం ప్రవంతి ఉభయకర్తలుగా ఉన్నారు. ప్రసాద ఉభయకర్తగా కందగడ్డల రమేష్, పిల్లలకు పుస్తకాలు, పెన్నులను అయితా శేఖర్ దంపతులు అందజేశారు. ప్రత్యేక పుష్పాలంకరణకు పాదర్తి అమర్‌నాథ్ ఉభయకర్తగా ఉన్నారు. దేవస్థానం అధ్యక్ష, కార్యదర్శులు కాకి శ్రీరామమూర్తి, పైడిమర్రి కిషోర్, ఓలేటి బాలసత్యనారాయణ, అయితా శ్రీధర్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మణ్ణిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దర్శించుకున్నారు.

శ్రీపార్వతీదేవికి సరస్వతీ దేవి అలంకారం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీ నాగేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దుర్గాష్టమిని పురస్కరించుకుని దేవస్థానం మట్టూ ఉన్న మాడవీధుల్లో అమ్మణ్ణి ఉత్సవమూర్తితో గ్రామోత్సవం నిర్వహించారు. పార్వతీదేవికి ప్రత్యేకంగా గాజులతో అలంకారం చేశారు. దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి పర్యవేక్షణలో దేవస్థాన ప్రధాన అర్చకులు పెళ్లేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. అమ్మణ్ణిని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఉరేసుకుని ఒకరి మృతి!

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని మన్నారుపోలూరు గ్రామం నూకలపాలెం వద్ద ఉన్న పంట పొలాల్లో ఉరేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని సోమవారం పోలీసులు కనుగొన్నారు. గ్రామానికి ఉత్తరం వైపున ఉన్న పంటపొలాల్లో తాటిచెట్టుకు ఉరేసుకుని సుమారు 50 సంవత్సరాల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. ఆకుపచ్చని రంగు టవల్‌లో ఉరేసుకుని చనిపోయినట్లు ఎస్ఐ బ్రహ్మనాయుడు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

భూమి ఆక్రమణపై ఎమ్మార్వోకు వినతి

పెళ్లకూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :పెళ్లకూరు మండల రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం నాడు జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినం (గ్రీవెన్స్ డే)లో పూనబాక పంచాయతీకి సంబంధించిన అట్ల బాలమ్మ, మనోహర్ మరియు దేగ చెంగమ్మ, జగ్గయ్య చెందిన వ్యవసాయ భూమి సర్వే నంబర్ 5009లో 90 సెంట్లు, సర్వేనెంబర్ 5008లో90 సెంట్లు భూమిని సింగమాల గ్రామానికి చెందిన తొట్టంబేటి ధనలక్ష్మి, ప్రేమ్‌కుమార్ అనే ఒక వ్యక్తి తమ భూమిని ఆక్రమించుకుని జామాయిల్ చెట్లను సాగు చేసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో విచారించి మాకు న్యాయం చేయాలని తహసిల్దార్ హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. ఇకనైనా అధికారులు దీనిపై విచారించి మా భూమిని మాకు ఇప్పించి న్యాయం చేయగలరని ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు.

కానూరులో పోషణ అభియాన్

పెళ్లకూరు సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మండలంలోని కానూరు రాజుపాలెం గ్రామం నందు సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ సామాజిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షుడు కలిచేటి. నరసింహులు, మహిళా విభాగ మండల అధ్యక్షురాలు విజయమ్మ, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ పరుశురామేశ్వరస్వామి సన్నిధిలో టిటిడి బోర్డు సభ్యుడు

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: గుడిమల్లం శ్రీపరుశురామేశ్వరస్వామి ఆలయానికి సోమవారం టిటిడి బోర్డు సభ్యుడు అక్కిన మునికోటేశ్వరరావు కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. వారికి గుడిమల్లం ఆలయం మాజీ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వహణాధికారి దర్శనం చేయించి, యోగశాల వద్ద వేద పండితులతో ఆశీర్వచం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ గిరినాయుడు, కార్యనిర్వహణాధికారి తమ ఆలయానికి నిత్యము అన్నమయ్య కీర్తనలు, వేద పారాయణం చేయుటకు నలుగురు వేదపారాయణదారులకు పంపగలరని విన్నవించారు. అలాగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మేల్‌చాట్ వస్త్రం, పాపానాయుడుపేట వద్ద టిటిడి నిధులతో ఆర్చిని నిర్మించాలని కోరారు. దీనికి స్పందించిన ఆయన తప్పకుండా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మెగా ఉచిత గుండె పరీక్ష శిబిరం విజయవంతం

తిరుపతి హెల్త్, సెప్టెంబరు 29 ప్రభాత వార్త : ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి, వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా ఉచిత గుండె పరీక్ష శిబిరం విజయవంతం అయింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై హృదయ సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన ఎంతైనా అవసరం అన్నారు. డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి సీఓఓ డాక్టర్ శ్రీధర్ ముని, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి, చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ పి. ప్రథిమ, ఇంటర్వేన్షనల్ కార్డియాలజిస్టు, హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్టు డాక్టర్ పాలెం సుమంత్‌రెడ్డి,ఇంటర్నేషనల్ కార్డియా లిస్టు, హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్టు డాక్టర్ అభిషేక్ కాషా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ నేత, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, వినాయక్ సాగర్ క్లబ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం రాజు, సెక్రటరీ చంద్ర, వైస్‌ప్రెసిడెంట్ శాంతి నాదర్, ట్రెజరర్ రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఉపాధ్యాయులకు డిఎస్సి నారాయణ సన్మానం

తిరుపతి విద్య సెప్టెంబర్ 29 ప్రభాతవార్త: మెగా డిఎస్సీలో విజయం సాధించిన టీచర్లతో నారాయణ డిఎస్సి కోచింగ్ సెంటర్ విజేతల విజయోత్సవ సభను కచ్చపి ఆడిటోరియంలో సోమవారం నిర్వహించింది.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి ప్రాధాన్యత ఇచ్చిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే తొలి సంతకం మెగా డిఎస్సీపైనే చేశారని ఆయన గుర్తు చేశారు. దీంతో పదహారు వేల మూడు వందల నలభై ఏడు పోస్టులకు పరీక్ష నిర్వహించగా పదిహేను వేల తొమ్మిది వందల నలభై ఒక్క మంది ఎంపికైయ్యారని ఆయన చెప్పారు. నారాయణ డిఎస్సీ కోచింగ్ సెంటర్ లో చదిని సుమారు మూడు వందల మంది టీచర్లుగా ఎన్నికైయ్యారని వచ్చే డిఎస్సీలో ఆరు వందల మంది నారాయణ కోచింగ్ సెంటర్ ద్వారా ఎన్నిక కావాలని ఆయన ఆకాంక్షించారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో టీచర్ల పాత్ర ఎనలేనిదని ఆయన చెప్పారు.గత ప్రభుత్వం ఐదేళ్ళలో ఒక్క డిఎస్సీ కూడా నిర్వహించ లేదని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమని ఆయన చెప్పారు. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ,నాయకులు పులిగోరు మురళీకృష్ణారెడ్డి.సురేంద్ర రెడ్డి,నారాయణ డీఎస్సీ స్టాఫ్,ఉద్యోగులు సాధించిన వారి కుటుంబ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

సమష్టికృషి...భక్తుల పరవశం

-గరుడసేవ విజయవంతంపై టిటిడి ఛైర్మన్ ,ఈఓ అభినందనలు



తిరుమల, సెప్టెంబం29ప్రభాతవార్తప్రతినిధి: బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధానమైన గరుడ వాహనసేవను దాదాపు 3లక్షమంది భక్తులు ప్రశాంతంగా వీక్షించేలా సౌకర్యాలు కల్పించి,భక్తుల పరవశం వెనుక కృషిచేసిన పోలీసు, టిటిడి, విజిలెన్స్, శ్రీవారిసేవకులు, ఆలయం ఉద్యోగుల పనితీరును టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ అభినందించారు. ఆదివారం రాత్రి గరుడ వాహనసేవ పెద్దఎత్తున జరిగినా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా